# కార్యకర్తలను కంటికి రెప్పలా

# కాపాడుకుంటాం

## ప్రభుత్వ పథకాలే బిఆర్ఎస్‌ను మూడోసారి గెలిపిస్తాయి

- అభివృద్ధిలో దేశానికే దిక్సూచి తెలంగాణ రాష్ట్రం
- యువత చేతిలోనే దేశ భవిష్యత్తు
- ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక
- ఎన్ఎస్‌యుఐకు చెందిన సుమారు 30 మంది యువకులు కూడా..
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్



**శామ్, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, అభివృద్ధిలో దేశానికే దిక్సూచి తెలంగాణ రాష్ట్రం నిలుస్తోందని, ప్రభుత్వ పథకాలే బిఆర్ఎస్‌ను మూడోసారి గెలిపిస్తాయని, యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి నుంచి కాంగ్రెస్ పార్టీ చెందిన సుమారు 20 కుటుంబాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కైపు నాగిరెడ్డి, యారం శ్రీనివాసరెడ్డి, పేరం సుబ్బారెడ్డి, డి.అశోక్, గురు తేజ, గంట రమేష్, నామ రాకేష్, గంట శోభనాచలం, ఇట్ట నాగరాజు, బత్తిని నాగార్జున, గంట కృష్ణ, గంట నవీన్, గంట సంతోష్, రంజిత్, గంట శ్రీకాంత్, నరేంద్ర ,హేమంత్, కొప్పుల వాసు, సారంగపాణి, బొంబాయి సాయి, సాగర్, సాయికుమార్, రాజేష్, కాంతయ్య,శ్రీను, లతో సహా పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నదని ఆ పథకాలే బిఆర్ఎస్‌ను మూడోసారి గెలిపిస్తాయని ఆయన అన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవు తున్నట్లు తెలిపారు, బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించాల న్నారు పార్టీ శ్రేణులు నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా



ఎగరవేసేందుకు కంకణ బద్దులు కావాలన్నారు.

**బీఆర్ఎస్ గూటికి ఎన్ఎస్‌యుఐకు చెందిన సుమారు 30 మంది యువకులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్‌లో) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో పినపాక నియోజకవర్గం బిఆర్‌టియూ విద్యార్థి విభాగం అధ్యక్షులు తాళ్లపల్లి రాహుల్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యుఐ చెందిన 30 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉన్నదని ఆయన అన్నారు భవిష్యత్ తరాల గురించి ఆలోచించే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అన్నారు, బిఆర్ఎస్ లోనే యువతకు ప్రాధాన్యత ఉన్నదని గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల పనిచేయాలన్నారు, యువత రాజకీయాలకు రావాలని సమాజం పట్ల సేవా భావం కలిగి ఉండాలని యువకులు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు.





# వాల్‌మార్ట్ ఫౌండేషన్ సపోర్ట్‌తో మహిళా రైతుల ఆర్థిక సాధికారతే లక్ష్యం

**హైదరాబాద్, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**

వాల్‌మార్ట్ ఫౌండేషన్ సపోర్ట్‌తో చిన్న కారు మహిళా రైతుల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వాల్‌మార్ట్ ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, వైస్ ప్రెసిడెంట్ జూలీ గెహర్కి తెలిపారు. అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒక ప్రకటన విడుదల చేశారు. వాల్‌మార్ట్ ఫౌండేషన్ మార్కెట్ యాక్సెస్ ప్రోగ్రామ్.. ప్రదాన్, యాక్సెస్, మెర్సీ కార్ప్స్, సృజన్ తదితర ఎన్జీవోలతో కలిసి పని చేస్తుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార?ండ్, కర్ణాటక, ఒడిశా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర తదితర తొమ్మిది జిల్లాల్లోని వ్యవసాయ సంఘాలకు సపోర్ట్ ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామన్నారు. రైతుల జీవనోపాధి మెరుగుకు ఐదేళ్ల వ్యూహాన్ని మార్చి 2023 లో ప్రకటించామని తెలిపారు. దీని ప్రకారం 2028 నాటికి కనీసం 50 శాతం మహిళలతో పది లక్షల మంది చిన్న కారు రైతులను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 2018 నుంచి ఈ ప్రోగ్రామ్ కింద 39 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టామన్నారు. ఎనిమిది లక్షల మంది రైతులను లక్ష్యంగా చేసుకున్నామని, 500 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు/రైతు ఉత్పత్తిదారుల సమూహాలను చేరుకోనున్నామన్నారు. వీరిలో సగానికి పైగా మహిళలు ఉన్నారన్నారు.

భారత్‌కు చెందిన ఇంపాక్ట్ మెజర్‌మెంట్ సంస్థ శంబోధి నిర్వహించిన ఇంపాక్ట్ స్టడీ ప్రకారం.. వాల్‌మార్ట్ ఫౌండేషన్ మార్కెట్ యాక్సెస్ ప్రోగ్రాం కింద మహిళా రైతులు ఎక్కువ భాగస్వామ్యం కనబరిచారన్నారు. ఎఫ్పీవోలలో తక్కువ మంది మహిళలు సభ్యత్వ రుసుము చెల్లించడానికి ఇంటి నుంచి రుణం తీసుకోవాల్సి వచ్చిందన్నారు (22 శాతం %జం%. 40శాతం). మహిళా రైతులు ఎక్కువ పంటను కలిగి ఉన్నారని (మార్కెట్ యాక్సెస్ మహిళా రైతులు 210 శాతం %జం% 149శాతం) తేలిందన్నారు. అధిక విలువైన పంటలను సాగు చేస్తున్నారని పేర్కొన్నారు.



ప్రధాన్ ద్వారా అమలు చేయబడిన ప్రాజెక్ట్ ప్రోఫిట్ తూర్పు భారత్ గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న, సన్న కారు రైతులు, గిరిజన కుటుంబాలకు చెందిన మహిళల సభ్యత్వంతో 60 మంది మహిళల నేతృత్వంలోని ఎఫ్పీవోలను పెంపొందించాలని ఉద్దేశించిందన్నారు. ఇది పశ్చిమ బెంగాల్, జార?ండ్, ఒడిశా, మధ్యప్రదేశ్‌లలో 60 ఎఫ్పీవోలు, లక్షా ఇరవై వేల మంది మహిళా రైతులతో పని చేస్తుందన్నారు. ఒడిశాలోని రాయగడకు చెందిన ముని హెప్రిక కథ ఈ ప్రాజెక్ట్ విజయానికి ఉదాహరణ అన్నారు. వార్షిక ఆదాయం రూ. ఇరవై వేల నుంచి లక్షా ఇరవై రెండు వేల తొమ్మిది వందల పద్నాలుగుకు చేరిందన్నారు. తెగులు నియంత్రణ, మెరుగైన సాగు పద్ధతులపై శిక్షణ పొందిన ముని దిగుబడి, ఆదాయాన్ని పెంచుకోగలిగిందని తెలిపారు.

యాక్సెస్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ప్రాజెక్ట్ ఉడాన్ క్రింద ఇన్‌క్లూజివ్ వాల్యూ చైన్‌ల ద్వారా చిన్న హోల్డర్ రైతుల ఆదాయాన్ని పెంచడానికి పనిచేస్తుందన్నారు. వారు 20 ఎఫ్పీవోలు (ఆరుగురు స్త్రీల నేతృత్వంలో), 12,000 మంది రైతులతో నిమగ్నమై ఉన్నారన్నారు. వీరిలో పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్‌లో 6,600 మంది మహిళా రైతులు ఉన్నారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సపోర్ట్ పొందిన చౌరాయ్ గ్రామానికి చెందిన హేమలతా లోధి, ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ (ఎఫ్‌పీసీ) ద్వారా రూ. 52,250 విలువైన 47.5 క్వింటాళ్ల వెల్లుల్లిని విక్రయించిందన్నారు. రూ. 9,500 అదనపు లాభం పొందిందన్నారు.

# పినపాక గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- బూత్ కోఆర్డినేటర్‌లు, ఓటర్ల ఇన్చార్‌లతో ప్రత్యేక సమావేశం

## అభివృద్ధి చేసే సర్కారుకే ప్రజలు అండగా ఉంటారు



**శామ్, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**
పినపాక గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, అభివృద్ధి చేసే సర్కారుకే ప్రజలు అండగా ఉంటారని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల సమత్ భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తన స్వగ్రామం కుర్నవల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసుకున్న బూత్ కోఆర్డినేటర్‌లు, 100 ఓటర్ల ఇన్చార్‌లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. ఎన్నికలు నవంబర్ 30న ఉన్నందున ప్రతి బూత్ లో బూత్ కమిటీల సమావేశం పెట్టి బూత్ ఇంచార్జ్ 100 ఓట్ల ఇన్చార్‌లు ప్రజలలో తిరుగుతూ మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. 40 రోజులు ప్రతీ కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటర్లను గుర్తించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలని అందుతున్న పథకాలను గుర్తు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి సీఎం కేసీఆర్‌ని ఎలాంటి అపోహలకు లోను కావద్దని 100% మనమే గెలుస్తున్నామని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారు రాష్ట్రాన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి సమృద్ధిగా సాగునీరు ఇస్తుండడంతో రైతులు ఏట రెండు పంటలు పండిస్తూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నట్లు తెలిపారు. నిరంతరం ఉచిత విద్యుత్‌తో వ్యవసాయం పారిశ్రామిక రంగంలో ప్రతి విప్లవం వచ్చింది అన్నారు. అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేదెందుకు సమన్వయంతో పని చేయాలన్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు రైతు బీమా, ఉచిత కరెంటు, మత్స్యకారులు, గొల్ల కురుమలు, దళిత బంధు, బీసీ మైనార్టీ సంక్షేమాన్ని లబ్ధిదారులకు పార్టీ నాయకులు నేతలు వివరించాలన్నారు. పినపాక నియోజకవర్గం కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. గతంలో ఎవరు చేయని విధంగా కోట్లాది రూపాయలను ప్రభుత్వం నుంచి మంజూరు చేసి రహదారుల నిర్మాణం బ్రిడ్జిలను నిర్మించుకోవడం జరిగింది అన్నారు. ఏజెన్సీ గ్రామంలోని గ్రామాలకు విద్య వైద్యంతో వ్యవసాయ రంగాలలో ముందున్నమన్నారు.








### కామన్వెల్త్ సదస్సుకు

## కరుణా గోపాల్‌కు ఆహ్వానం



**హైదరాబాద్, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**
దక్షిణాఫ్రికాలోని రువాండాలో గల కిగాలీలో జరగనున్న 'కామన్వెల్త్ లోకల్ గవర్నమెంట్ కాన్ఫరెన్స్' కు భారతీయ జనతా పార్టీ నాయకురాలు, ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ అధ్యక్షురాలు కరుణా గోపాల్ వర్తకవికి ఆహ్వానం అందింది. కామన్వెల్త్ లోకల్ గవర్నమెంట్ ఫోరమ్ సెక్రటరీ జనరల్ (సీఎల్జీఎఫ్, లండన్) నుంచి ఈ ఆహ్వానం పంపించారు. ఈ సమావేశాన్ని నవంబర్ 2023లో రువాండా ప్రభుత్వం నిర్వహించనుంది. ఇది కామన్వెల్త్ 2.6 బిలియన్ పౌరుల శ్రేయస్సుపై దృష్టి సారించే సంస్థ. 2023లో ఈ కాన్ఫరెన్స్ థీమ్ 'బిల్డింగ్ రీసైలెన్స్ ఎక్రాస్ ది కామన్వెల్త్'. ఈ సదస్సులో ప్రభుత్వాలు, డెవలప్‌మెంట్ ఏజెన్సీలు, పౌర సమాజం, ప్రైవేట్ రంగానికి చెందిన ఉన్నత స్థాయి వక్తలతో సహా కామన్వెల్త్‌లోని 56 సభ్య దేశాల నుంచి దాదాపు 500 మంది సీనియర్ మేయర్‌లు, మంత్రులు, సీనియర్ అధికారులు తదితరులు హాజరుకానున్నారు. 'పీపుల్ సెంట్రిక్ గవర్నెన్స్, సస్టైనబుల్ సిటీస్, ఇన్నోవేషన్, టెక్నాలజీపై ఆమెకున్న అపారమైన అంతర్జాతీయ నైపుణ్యంతో ప్లీనరీ కీనోట్ స్పీకర్‌గా ఉండటం మాకు గర్వకారణం' అని ఆహ్వాన పత్రిక పేర్కొంది. సీఎల్జీఎఫ్ అనేది గ్లోబల్ పాలసీ షేపింగ్ కోసం నగర ప్రభుత్వాలకు సంబంధించిన కీలక సమస్యలను చర్చించడానికి ఒక గ్లోబల్ ప్లాట్‌ఫారమ్. ఈ సదస్సు సిఫార్సులు 2024 కామన్వెల్త్ ప్రభుత్వాధినేతల సమావేశం (చోగమ్)లో భాగస్వామ్యం చేయనున్నారు. ఈ సందర్భంగా కరుణా గోపాల్ వర్తకవి మాట్లాడుతూ కామన్వెల్త్ బడ్జెట్‌లో మన దేశం కంట్రీబ్యూషన్ నాల్గవ అతిపెద్దదన్నారు. భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించడం సంతోషంగా ఉందన్నారు. సీఎల్జీఎఫ్ గ్లోబల్ పాలసీ సమస్యలపై ఐక్యరాజ్య సమితి, కామన్వెల్త్ ప్రభుత్వాధినేతలు, యూరోపియన్ యూనియన్‌తో నేరుగా నిమగ్నమై ఉన్నందున, 'వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్'గా కూడా పరిగణించబడే భారతదేశం స్వరం విస్తరించబడుతుందన్నారు. సీఎల్జీఎఫ్, కామన్వెల్త్ భాగస్వాములు 'కామన్వెల్త్‌లో స్థిరమైన పట్టణీకరణ'పై కాల్ టు యాక్షన్‌ను ప్రారంభించారన్నారు. ఇది పట్టణీకరణ, వాతావరణ మార్పుల ప్రభావాలను పరిష్కరించడంలో ఎక్కువ దృష్టి పెడుతుందన్నారు.

# పెద్దమ్మతల్లి సాక్షిగా
# కాంగ్రెస్‌దే విజయం

- బిజెపి, బిఆర్ఎస్‌లను ఓడించండి
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావు
- పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు
- ముమ్మరంగా కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాల ప్రచారం



**శామ్, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**
రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ ఇందుకోసం అగ్రనేతలందరూ కలిసికట్టుగా శుక్రవారం పాల్వంచ జగన్నాధపురంలో ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మహిళలకు ప్రతీ నెల రూ.2,500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కు గ్యాస్ సిలిండర్, రైతులకు ఏటా రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, పంటకు రూ.500 బోనస్, ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇళ్లు లేనివారికి ఇంటి స్థలంతో పాటు రూ.5లక్షల సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని వివరిస్తున్నారు. నెలకు రూ.4 వేల పింఛన్, రూ.10 లక్షల ఆరోగ్యబీమా, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూళ్లు నెలకొల్పుతామని చెబుతున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, ఈసారి తమకు అధికారం ఇస్తే తప్పనిసరిగా హామీలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకి రెడ్డి, పాల్వంచ పట్టణ





అధ్యక్షులు నూకల రంగారావు, బ్లాక్ అధ్యక్షులు వీరయ్య చౌదరి, మైనార్టీ పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, బీసీ నాయకులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, స్థానిక నాయకులు దేవేందర్, శ్రీను, కిషన్, రామా, మైనార్టీ నాయకులు గౌస్ భాయ్, అయూబ్ ఖాన్, సత్యనారాయణ, సతీష్, రాజు, మహేష్, నవీన్, వెంకటేశ్వరరెడ్డి , రామారావు, శ్రీశైలం, నాగేశ్వరరావు, నిరంజన్ రెడ్డి, శ్యామ్, నరేష్, పండు, ప్రవీణ్, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాల్వంచలో భద్రాద్రి జిల్లా
# సీపీఐ విస్తృత కౌన్సిల్ సమావేశం

- జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



**శామ్, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**
భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) విస్తృత కౌన్సిల్ సమావేశం 14న శనివారం పాల్వంచ పార్టీ కార్యాలయం సీఆర్ భవన్లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలు, పార్టీ కార్యకలాపాలపై సమీక్ష, భవిష్యత్తు కర్తవ్యాలు, ప్రజాసంఘాల కార్యకలాపాలపై చర్చించనున్నట్లు సాబీర్ తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా సమితి సభ్యులు, మండలాలు, పట్టణాల కేయదర్శులు, ప్రజాసంఘాల భాద్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.



# 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక
## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**శామ్, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలే పార్టీకి హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తున్నామని అన్నారు, అలాగే భవిష్యత్ పార్టీ కార్యక్రమాలను వివరిస్తూ ప్రతి ఒక్క ఓటర్లు చేరుకొని చైతన్యపరచాలన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేలా..

- సకాలంలో స్పందించాడు.. సమస్య పరిష్కరించాడు..
- రూ.10వేల వ్యయంతో.. సఫాయి బస్తీలో చేతి పంపు మరమ్మత్తులు
- కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇమందిఉదయ్ కుమార్





**శామ్, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**
కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 18, 21 వార్డులకు సంబంధించి సుమారు 50 కుటుంబాలకు దాహార్తిని తీర్చే చేతి పంపు పాడైపోయి నెలల పాటు రోజులు గడుస్తున్న పాలకులు గానీ మున్సిపల్ అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో అవార్డు ప్రజలు తాగునీటి కోసం అల్లాడారు. అక్కడున్న వార్డు ప్రజలకు అత్యంత అవసరం గా ఉన్న చేతిపంపు మరమ్మత్తులకు గురైందని నెత్తినోరు మొత్తుకున్న సంబంధిత మున్సిపల్ కౌన్సిలర్ మొఖం చాటేయడంతోపాటు బాగు చేసేందుకు డబ్బులు లేవు వార్డు ప్రజలే కొందరు డబ్బులు వేసుకొని బాగు చేయించుకోండి అని ఉచిత సలహాలు ఇచ్చి తప్పించుకు తిరుగుతున్నారని వార్డు ప్రజలు వాపోయారు. సఫాయి బస్తీ లో ఉన్న మరమ్మతులకు గురైన చేతిపంపును బాగు చేయండి బాబు అని ప్రాధేయపడుతూ వారి వారి వాట్సాప్ ల ద్వారా అభ్యర్థుల మేరకు వెంటనే స్పందించిన కొత్తగూడెం ప్రజల శ్రేయోభిలాషి ఆజాద్ అధికార సేన రాష్ట్ర అధ్యక్షులు, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ శుక్రవారం రాత్రి స్పందించారు. వెంటనే సఫాయిబస్తీ ప్రాంతానికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ వార్డులో చేతిపంపు మరమ్మత్తులు గురైందని తక్షణమే దానిని బాగు చేయాలని అభ్యర్ధనమేరకు రూ 10 వేల రూపాయల సొంత ఖర్చులతో తక్షణమే బాగు చేసి ఆ చేతి పంపును వినియోగంలోకి తెచ్చారు. సమస్య చెప్పగానే వెంటనే స్పందించిన ఇమంది ఉదయ్ కుమార్ కు సఫాయిబస్తీ వార్డు ప్రజల నుంచి అభినందనలు వెలువెత్తుతున్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ ఇది చిన్నపాటి సాయమేనని ప్రజల కోసం అనునిత్యం కృషి చేస్తానని ఎలాంటి సమస్య వచ్చినా తాను ముందు ఉంటానని అక్కడున్న ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్ కుటుంబ సభ్యులు కృష్ణవేణి ,గణేష్, సీమకుర్తి రామకృష్ణ ,దశరథ్ రజువ తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం

- కాంగ్రెస్ మహా సముద్రం లాంటిది
- మహా వృక్షం లాంటి కాంగ్రెస్ పార్టీపై రాళ్లు వేయడం కొత్తేమీకాదు
- బంగారు తెలంగాణలో చందాలు.. దందాలు తప్ప అభివృద్ధి శూన్యం
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరిని పెట్టానా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం
- అందరం కలిసికట్టుగా గెలుపే దిశగా పని చేస్తాం
- కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ అడ్డా
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ప్రకటన



**శామ్, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీ మహా సముద్రం లాంటిదని, కాంగ్రెస్‌లో ఎలాంటి వర్గాలు... విభేదాలు లేవని... మహా వృక్షం లాంటి కాంగ్రెస్ పార్టీపై రాళ్లు వేయడం కొత్తేమీ కాదని... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరిని పెట్టినా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని, బంగారు తెలంగాణలో చందాలు.. దందాలు తప్ప అభివృద్ధి శూన్యమని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరిని పెట్టానా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని, అందరం కలిసికట్టుగా గెలుపే దిశగా పని చేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాల్ రావు, బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న, కాంగ్రెస్ జిల్లా నాయకులు తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేదితో పాటు కొత్తగూడెం నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు కలిసి శుక్రవారం విలేకరుల సమావేశం కొత్తగూడెంలోని ఓ ప్రయువేటు హెటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... బిఆర్‌ఎస్ పార్టీ అక్రమాలు... దందాలకే పరిమితమైందని... బంగారు తెలంగాణలో చందాలు.. దందాలు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. కొత్తగూడెం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఎవరిని నియమించినా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కొత్తగూడెం అసెంబ్లీ టికెట్ ఎవరికి కేటాయించిన వారికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో ఎటువంటి వర్గవిభేదలు లేవని, అందరం కలిసికట్టుగా గెలుపే దిశగా పని చేస్తామన్నారు. త్వరలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కొత్తగూడెం టికెట్లు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికీ కేటాయించినా వారికి సంపూర్ణ మద్దతు ఉంటుందని, నియోజకవర్గంలో వర్గావిభేదాలు పక్కనబెట్టి అధిష్టానం నిర్ణయం మేరకు అందరం కలిసి పార్టీ అభ్యర్థిని గెలిపించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలన విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి వివరించి ప్రజలను చైతన్య పరచడం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని, కెసిఆర్ పాలన వల్ల ప్రజలు విసిగిపోయారని ప్రజలు పడరని పాట్లు పడుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రజాసంక్షేమ పథకాల గురించి ప్రజలకు క్లుప్తంగా తెలియజేస్తున్నాం అధిష్టానానికి ఎక్కడ బలం ఉందో ఎక్కడ పొత్తులు పెట్టుకుంటే బాగుంటుంది అనే విషయాలు ఏఐసిసి పెద్దలు చూసుకుంటారు, కొత్తగూడెం గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన దేవత సోనియాగాంధీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలలో గెలిపించి సోనియాగాంధీకి బహుమతిగా సమర్పించాలని, రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు మల్లికార్జున్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పట్టణ మైనార్టీ అధ్యక్షురాలు జరీనా, పట్టణ యస్సీ సెల్ అద్యక్షులు కల్లేపల్లి రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తుమ్ చౌదరి, సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి, కలిపాక సత్యనారాయణ, రామ లక్ష్మణ, మైనార్టీ చుంచుపల్లి మండలం మైనార్టీ అద్యక్షులు పక్రొద్దిన్, పట్టణ మహిళ అధ్యక్షురాలు వాలి, చంద్రకళ,ఎండి ఖలీల్, దుగ్గిరాశి సతీష్, ఆయుబ్, గౌస్, రాము, పండు, కోమరైయ్యా, మొద్దు శ్రీను, గడ్డిగుట్ట నరేష్, జక్కుల శ్రీనివాస్, పాంచాల నాగభూషణం, సిరంగి శ్రీను, ఖాదర్, గోరె బాబు, పెద్ద బాబు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా..

## డా. జియస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

- వేదిక కానున్న కొత్తగూడెం శ్రీనగర్‌లోని జనహిత ప్రాంగణం
- తొమ్మిది రోజుల సంబురాలకు ఏర్పాట్లు పూర్తి
- అందమైన బతుకమ్మకు ప్రతి రోజూ పట్టుచీర కానుక..



**శామ్, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా.. గతేడాది కంటే రెట్టింపు ఉత్సాహంతో ఈ ఏడాది కూడా డా. జియస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంటరాన్ని అంటనున్నాయి. అందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలోని శ్రీనగర్ పంచాయతీ పరిధిలోని జనహిత ప్రాంగణం వేదిక కానున్నది.

తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబురాలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా. జియస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మహిళామణులకు ఎలాంటి ఆటం కం కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం నుంచి 9 రోజులు పాటు డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ సంబరా లను అద్భుతంగా నిర్వహించనున్నారు. జనహిత ప్రాంగణంలో కొత్తగూడెం నియోజకవర్గ మహిళామ ణులందరూ ఉత్సహంగా పాల్గొనాలని ట్రస్ట్ నిర్వాహ కులు కోరారు. బతుకమ్మ సంబురాల చివరి తొమ్మిదవ రోజున బహుమతులు పొందాలని విజ్ఞప్తి చేశారు.

### బతుకమ్మ సంబురాలు విజవంతం చేయాలి

**ట్రస్ట్ కో ఆర్డనేటర్ మోదుగు.జోగారావు**

డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనహిత ప్రాంగణంలో జరుగు "బతుకమ్మ పండుగ సంబరాలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని ట్రస్ట్ కో ఆర్డనేటర్ మోదుగు.జోగారావు కోరారు. శనివారం నుంచి 9 రోజులు పాటు డా.జి.యస్. ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ సంబరాలను తొమ్మిది రోజులు జనహిత ప్రాంగణంలో కొత్తగూడం నియోజకవర్గ మహిళా మణులందరూ పాల్గొని బతకమ్మ ఆట, పాటలతో ఉత్సహంగా బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. చివరి 9వ రోజున బహుమతులు పొందాలని ట్రస్ట్ కోఆర్డనేటర్ మోదుగు.జోగారావు కోరినారు. మహిళల కోసం జనహిత ప్రాంగణాన్ని డా.జి.యస్.ఆర్.ట్రస్ట్ చైర్మన్ డా.శ్రీనివాసరావు గడల ఆదేశం మేరకు అత్యంత సుందరంగా ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి.అంజి, ఆరేళ్లి.శ్రీను,ప్రభాకర్, జి.వి.ఆర్ ప్రసాద్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ పంపిణీ

**శామ్, అక్టోబర్13(కెరటం ప్రతినిధి)**

డా.జి.యస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్, హెల్త్ డైరెక్టర్, రాష్ట్ర ఎన్.హెచ్.ఎం అదనపు కమీషనర్ డా.శ్రీనివాసరావు గడల ఆదేశాను ప్రకారం శుక్రవారం కొత్తగుడెంలోని జనాహిత ప్రాంగణంలో కొత్తగూడం, మేదరబస్తికి చెందిన వికలాంగులు పిల్లి.రాజేష్‌కు ట్రై సైకిల్ అందజేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోఆర్డినేటర్ మోదుగు.జోగారావు,ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి.అంజి, గుగులోత్.ప్రభాకర్, ట్రస్ట్ సభ్యులు ఆరేళ్ళి.శ్రీనివాస్, ప్రసాద్, లావుడ్య.నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

